నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

బుధవారం 29 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 29, 2023
NAGARKURNOOL
పేజీలు : 12
PAGES



మద్దూర్ రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్‌రెడ్డి

- రైతుబంధు ఖతం కావాలా ? కాంగ్రెస్ ఖతం కావాలా ?
- కాంగ్రెస్‌కు ఓటేస్తే 3 గంటల కరెంటుతో ముప్పతిప్పలే..
- రేవంత్ కొడంగల్‌కా నై.. కామారెడ్డికా నై..
- నరేందర్‌రెడ్డి గెలిస్తే.. సముచిత స్థానం కల్పిస్తాం..
- లీడర్లను కొనొచ్చు.. ఇక్కడి బిడ్డల ఆత్మగౌరవాన్ని కొనలేవు..

12

- మద్దూర్ రోడ్‌షోలో మంత్రి హరీశ్‌రావు

## కాంగ్రెస్‌కు ఓటేస్తే..

# కష్టాలు గ్యారెంటీ

'సంక్షేమ పథకాలు కావాలంటే మళ్లీ కేసీఆరే సీఎం కావాలి.. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైతం.. మూడు గంటల కరెంట్‌తో రైతులు ముప్ప తిప్పలు పడాల్సి వస్తది..' అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి గుడి కట్టలేదు.. బడి కట్టలేదు.. ఎలా గెలుస్తారని ప్రశ్నించారు. కొడంగల్‌ను అభివృద్ధి చేసిన నరేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తే సముచిత స్థానం కల్పిస్తామని, మద్దూర్‌ను మున్సిపాలిటీ చేస్తామని హామీ ఇచ్చారు. దౌల్తాబాద్ మండల ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు, నియోజకవర్గంలో డివిజన్ కేంద్రం ఏర్పాటు అవుతుందన్నారు. లీడర్లను కొనొచ్చుగానీ కొడంగల్ బిడ్డల ఆత్మగౌరవాన్ని కొనలేవని రైవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. రైతుబంధు ఖతం కావాలా ? కాంగ్రెస్ ఖతం కావాలా ? ఆలోచించాలని ప్రజలకు సూచించారు. రేవంత్ కొడంగల్‌కా నై.. కామారెడ్డికా నై.. రెండో సారీ పరాభవం తప్పదు.. అని హెచ్చరించారు.

*- కొడంగల్/ మద్దూరు, నవంబర్ 28*



మద్దూర్‌లో రోడ్ షోకు హాజరైన అశేష జనవాహిని

వివరాలు 5లో..



నాగర్‌కర్నూల్‌లో నిర్వహించిన రోడ్‌షోకు హాజరైన ప్రజలు

## అభివృద్ధిని చూసి

# ఆశీర్వదించండి

- కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే..
- ఆరు గ్యారెంటీలు అన్నీ అబద్ధాలే..
- బీఆర్ఎస్‌తోనే సుస్థిరపాలన సాధ్యం
- కేసీఆర్‌ను మరోసారి సీఎంను చేసుకుందాం
- ఎమ్మెల్యేలు గువ్వల, మర్రి, బీరం, జైపాల్‌యాదవ్ పిలుపు

4వ పేజీలో



- సమస్యాత్మక కేంద్రాలపై దృష్టి
- ఇంటింటికీ ఓటర్ స్లిప్పుల పంపిణీ
- ఓటు హక్కుపై ఊరూరా అవగాహన
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

## ప్రచారం

# పరిసమాప్తం

5

- రేపు పోలింగ్.. సర్వం సన్నద్ధం
- స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటింగ్‌కు ఏర్పాట్లు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర పడింది.. కొన్ని రోజులుగా మోత మోగిన మైకులు మూగబోయాయి. మంగళ వారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం పరిసమాప్తమైంది. కాగా, గురువారం పోలింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటింగ్ నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల అధికారులు సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



## నువ్వొద్దు.. నీ పాలనొద్దు

వివరాలు 8,9లో..

- కరెంట్, ధరణిపై అక్కసు
- వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించేలా కాంగ్రెస్ వ్యాఖ్యలు
- రేవంత్ తీరును తప్పుబడుతున్న ఉమ్మడి జిల్లా కర్షకులు
- బీఆర్ఎస్సే కావాలంటూ స్పష్టం

## వరి తాళ్లు..

# ఉరి తాళ్లే..!

- కాంగ్రెస్‌తో అభివృద్ధి వెనక్కి..
- పడిపోనున్న సాగు విస్తీర్ణం
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాశనం
- పాతాళానికి భూముల ధరలు
- ఉపాధి కరువై మళ్లీ వలస బాట
- కాంగ్రెస్ వద్దు.. బీఆర్ఎస్సే ముద్దంటున్న రైతులు

తొమ్మిదిన్నరేండ్లు ఎంతో కష్టపడి రాష్ట్రంలో నిర్మించుకున్న వ్యవస్థ ఒక్కసారిగా కుప్పకూలుతది. బంగారు తెలంగాణ దిశగా పడుతున్న అడుగులు ఆగిపోయే ప్రమాదం ఉన్నది. కాంగ్రెస్ విధానాలు ప్రగతికి వినాశకాలుగా మారనున్నాయి. అధికార దాహంతో ఆ పార్టీ నాయకులు నోటికి ఏది పడితే అది చెబుతూ బూటకపు హామీలు గుప్పిస్తున్నది. ప్రజలను, రైతులను మోసం చేయడానికి కుట్ర రాజకీయానికి తెరతీసింది. వారిని నమ్మితే ఎన్కటి రోజులు రావడం పక్కా అని రైతులే అంటున్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్తుందని, దీంతో ఉపాధి లేక మళ్లీ వలస బాట తప్పదని హెచ్చరిస్తున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నాశనం కావడంతోపాటు భూముల ధరలు పాతాళానికి పాడిపోవడం ఖాయమంటున్నారు. పట్నానికి బస్సుల్లో వలసవెళ్లే బతుకులు మాకొద్దంటున్నారు. తమ సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కే జై కొడుతూ మద్దతు పలుకుతున్నారు.

*- వనపర్తి, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)*